

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## నేడు ఐలాపూర్‌కి మాజీ మంత్రి హరీష్ రావు రాక

**అమీన్ పూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్‌లో నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ ముగింపు వేడుకల కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు ట్రోఫీ నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ యాదవ్ తెలిపారు. శనివారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఫైనల్ పోటీలతో పాటు విజేతలకు లక్ష రూపాయలు నగదు బహుమతి, ట్రోఫీలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా శ్రీ దత్త జయంతి

**కొల్చారం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
ఆది గురువు, త్రిమూర్తి స్వరూపుడు దత్తాత్రేయుడి జయంతి వేడుకలు శనివారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ఆశ్రమంలో వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గురు మాధవానంద స్వామి జయంతి వేడుకలు సైతం ఇదే రోజు కావడంతో ఆశ్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దత్తాత్రేయుడి పూజా కార్యక్రమాన్ని మాధవానంద స్వామి భక్తులచే దత్తాత్రేయుడి నామస్మరణల మధ్య నిర్వహించారు. అనంతరం మాధవానంద స్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు స్వామి వారి పాద పూజ, భారతి కార్యక్రమాన్ని శ్రీ మధుసూదన్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి భక్తి ప్రవచనాలు వినిపించారు. హాజరైన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు, మాధవా నంద స్వామి శిష్య బృందం ప్రభు లింగం, బొజ్జ వెంకటరమణ, పాండురంగ చారి, గంగసాని రాజిరెడ్డి, రాజంగారి పోచయ్య, భక్త బృందం తదితరులు ఉన్నారు.

## హుస్నాబాద్ బేకరీలలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

(వార్త ప్రభావం)

**-నాణ్యత పాటించని బేకరీల లైసెన్సుల రద్దు**

**-పలు బేకరీలకు జరిమానా...**



ఒక బేకరీలో తనిఖీలు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ అధికారులు

**నహుస్నాబాద్‌రూరల్, డిసెంబరు14, ప్రభాతవార్త**
బేకరీలలో కల్తీ ఆహార పదార్థాలు అనే శీర్షికతో శనివారం రోజున ప్రచురితమైన వార్తకు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూషతో పాటు హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌లు స్పందించారు. శనివారం రోజున ఉదయం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం తన సిబ్బందితో కలసి పలు బేకరీలలో అకస్మికంగా తనిఖీలు నిర్వహించగా పలు బేకరీలలో కాలం చెల్లిన ఆహార పదార్థాలతో ఫ్రిజ్‌లలో కుళ్లిపోయిన చికెన్, ప్లాస్టిక్ కవర్ల వినియోగం, అమ్మకాలు జరుపుతున్న బేకరీలకు ఒక్కో బేకరీకి రూ మూడు వేల నుండి 5వేల వరకు జరిమానాలు విధించినట్లు వివరించడంతో పాటు కుళ్లిపోయిన చికెన్‌తో పాటు ప్లాస్టిక్ కవర్లు స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు. ఇదిలా ఉంటే మద్యాహ్నం సమయంలో సిద్దిపేట జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష మైసూర్ బేకరితో పాటు మహాలక్ష్మి, హనుమాన్ బేకరీలను అకస్మికంగా సందర్శించి పరిశీలించారు. మైసూర్ బేకరీలో ఎగ్ పప్స్, చికెన్ పప్స్ తయారు చేసే విదానం, పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలు, విక్రయిస్తున్న ఆహార పదార్థాల పదార్థాలను వాటి తేదీలను పరిశీలించగా ఫ్రిజ్‌లో నేటితో ముగియనున్న కూల్‌డ్రింగ్స్ దొరకడంతో మైసూర్ బేకరికి సంబందించిన లైసెన్స్‌ను తాత్కాలికంగా రద్దు చేయడంతో పాటు బేకరీ నుండి దిల్‌పసంద్‌తో పాటు పలు తినుబండారాల పరీక్షించేందుకు నమూనాలను సేకరించారు. అనంతరం మరో బేకరినీ సందర్శించి పరిశీలించగా అంతా సరిగ్గానే ఉన్నా బేకరీలో విక్రయించే ఆహార పదార్థాల తయారీ గోదాంలో నాణ్యత పాటించకుండా వారు వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి బేకరీ లైసెన్సును రద్దు చేశారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న మంజునాథ బేకరీలో కూడా తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హుస్నాబాద్ బేకరీలలో కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని ప్రభాతవార్త కథనాన్ని చూసి అకస్మికంగా తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీల్లో కొన్ని బేకరీల నుండి సేకరించిన నమూనాల ఫలితాలు వచ్చిన తర్వాత వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కల్తీ ఆహార పదార్థాలు, కాలం చెల్లిన వస్తువులను ఎవరు విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఉదయం వచ్చిన మున్సిపల్ అధికారులు బేకరీలలో ఉన్న కాలం చెల్లిన ఆహార పదార్థాలతో పాటు కుళ్లిపోయిన చికెన్‌లు స్వాదీనం చేసుకుని ఫైన్‌లు వేసి వొదిలేయగా అనంతరం వచ్చిన ఫుడ్ ఇన్స్పెక్టర్‌కు కొన్ని బేకరీలలో ఎలాంటి తప్పులు కనబడలేదని.. ఇది ఇలాగే కొనసాగాలంటే అప్పుడప్పుడు అధికారులు అకస్మక తనిఖీలు చేస్తే తప్ప బేకరీ నిర్వాహకులలో మార్పు రాదని పలువురు అనుకుంటున్నారు.

## రాజీయే రాజమార్గం

**-జాతీయ లోక్ అదాలత్‌లో 896 కేసులు పరిష్కారం**

**-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక**



జాతీయ లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక

**గజ్వేల్, డిసెంబరు 14 (ప్రభాతవార్త):**
రాజీయే రాజమార్గమని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంక పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 896 కేసులను పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని, ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో ఎన్నో కేసులను రాజీ చేసినట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అని స్పష్టం చేశారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. క్షణికావేశంలో చిన్న చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చన్నారు. లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్.పాండరి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింలు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహ్మాచారి, నరేష్, జ్యోతేంద్రనాథ్, కనకయ్య, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, వివిధ బ్యాంకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభ స్వామి గుట్ట ఉత్సవాలు

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట పట్టణంలోని అనంత పద్మ నాబ స్వామి గుట్ట వద్ద శ్రీ జగద్గురు దత్తాత్రేయ స్వామి వారి 44వ వార్షికోత్సవ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు జ్ఞానేశ్వర మహారాజ్ తెలిపారు. ఉదయం అచల బోదానంద యోగీశ్వర భూమి నాథం మహారాజ్ ఛాయా చిత్రపటాన్ని గుట్ట చుట్టూ ఊరేగింపు, ధ్వజారోహణము, కామదేనువ యజ్ఞము, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# విద్యారంగానికే మొదటి ప్రాధాన్యం

## ఎమ్మెల్యే డాక్టరు సంజీవరెడ్డి



గిరిజనబాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు అదిరోహించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మండలం జూకల్ శివారుల గల గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యూ కామన్ డైట్ మెను ఇంప్లిమెంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులు చదువుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ముందడుగు వేస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రుల ఇక్కడి గురువుల పేర్లు ఉన్నత స్థాయికి తెచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు డైట్ మెను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గత బిఆర్ఆర్ ప్రభుత్వం 2017 సంవత్సరం నుంచి మెను ఛార్చిలు పెంచలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని న్యూ కామన్ డైట్ మెను పెంచిందన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులు చదువుకునేందుకు నూతనంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కూడా ప్రారంభించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే హాస్టల్లో గల పాఠశాలల్లోని క్లాస్ రూమ్‌లను పరిశీలించి విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తేవాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నిరుద్యోగ యువత కొరకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్‌డీఓ అశోక చక్రవర్తి, తహాశీల్దార్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, నారాయణఖేడ్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్, వైస్ ఛైర్మన్ దారం శంకర్‌సేట్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**-గ్రూప్-2 పరీక్షకు 16 కేంద్రాల్లో 5885 మంది అభ్యర్థులు -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
మెదక్ జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, బయోమెట్రిక్ పరికరాలు, సీసీ కెమెరాలను పర్యవేక్షించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదుల్లోని బెంచీలపై అతికించిన హాల్ టికెట్‌ల నంబర్‌లను అత్యంత జాగ్రత్తగా, సక్రమంగా ఉండే విధంగా సరిచూసుకోవాలన్నారు. అలాగే బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అభ్యర్థులు తికమక పడకుండా పరీక్ష కేంద్రాన్ని సూచించే విధంగా ఫ్లెక్సీలను ను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నాలుగు పేపర్ల వారీగా ఈ పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 5855 మంది అభ్యర్థులు 16 పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్ నియోజకవర్గంలో 11 పరీక్షా కేంద్రాలకు గాను 3,769 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, నర్సాపూర్ నియోజకవర్గంలో 03 సెంటర్లకు గాను 1511 మంది, తూప్రాన్‌లో 02 సెంటర్లకు గాను 575 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పరీక్ష సమయానికి పోలీస్ సెక్యూరిటీ పగడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. అలాగే గ్రూప్-2కు హాజరయ్యే అభ్యర్థులందరికీ కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు..**
అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్‌ను ఏ4 సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్‌పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టికెట్‌పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యా సంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్‌తో మూడు పాస్‌పోర్టు ఫోటోలతో పాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌ను, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకు ఒకసారి బెల్ మోగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

## నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకే కొత్త మెనూ



కొత్త మెనూను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

**మిరుదొడ్డి, డిసెంబరు 14, ప్రభాతవార్త :**
గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జిలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. మండల పరిధిలోని అల్వాలలో శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లలో కొత్త డైట్ మెనూ చార్జిను ప్రారంభించారు. అంతకు ముందు గురుకుల విద్యాలయంలో తరగతి గదులు, పరిసరాలు, డార్మెంటరీ, కిచెన్ చ డైనింగ్ హాల్, వంట సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్, గంథ్రాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త డైట్ ప్రకారం రోజు వారిగా మెనూ రూపొందించడం జరిగిందని దాని ప్రకారం ఉదయం స్నాక్స్, బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్‌ను మెనూ ప్రకారం మాంసాహారంను నిర్ణత రోజులలో పరిశుభ్రంగా వండి విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. మెనూ అములను పర్యవేక్షించడానికి జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని వేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పేపర్ తప్పకుండా చదవాలన్నారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం గురుకులంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో, గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ రఘునందన్‌రావు, తహాశీల్దార్, ఎంపిడిఓ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలతో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు14, ప్రభాతవార్త**
జమిలీ ఎన్నికల పేరుతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం రోజున పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకునేందుకు ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీల శక్తులు ప్రత్యక్ష ఆందోళనకు పూనుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటతప్పుతోందన్నారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికరంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించి అర్హులందరికీ రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం కోసం ఎకరాకు రూ 15వేల సహాయాన్ని రైతుల అకౌంట్‌లలో జమ చేయాలన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. అంతే కాకుండా చిరు ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు, వేతనాలు, మాజీ సర్పంచ్‌లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. అంతకు ముందు సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క మల్లేష్, ఖమ్మం పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌లు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, వెంకటరెడ్డి, ఎడల వనేష్, కనుకుంట్ల శంకర్, లక్ష్మణ్, అశోక్, ఆయా మండలాల అధ్యక్షులు కొమ్ముల భాస్కర్, బోనగిరి రూపేష్, ముంజ గోపి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పిల్లి రజిని, సరోజన, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అధ్యక్షులు సంగెం మధు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామగల్ల నరేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కర్కపట్ల పారిశ్రామిక వాడలో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు



కర్కపట్ల పారిశ్రామిక వాడలో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీ చేస్తున్న దృశ్యం

**మర్కుక్, డిసెంబరు 14 (ప్రభాతవార్త):**
సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మర్కుక్ మండల పరిధిలోని కర్కపట్ల పారిశ్రామిక వాడలో శనివారం మర్కుక్ ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల భారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఓ కంటితో కనిపెడుతూ ఉండాలని సూచించారు. తాత్కాలిక ఆనందం కోసం యువకులు డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణకై నార్కోటిక్ డాగ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు చేశామని తెలిపారు. గంజాయి రహిత జిల్లాయే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా, అక్రమంగా రవాణా చేసినా, పాన్ షాపుల్లో కానీ ఇతర షాపుల్లో అమ్మినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాలు ఎవరైనా విక్రయిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా మర్కుక్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్వాడ్ హాండ్లర్ కానిస్టేబుళ్లు అజయ్, కరుణాకర్, వర్క్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి సర్కారు శ్రీకారం


**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 14, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టిందని కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీఅనంద్ అన్నారు. శనివారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 37వ వార్డులో కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీఅనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో అమె పాల్గొని మాట్లాడారు. గూడు లేని అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. గూడులేని నిరుపేదలకు గూడు కట్టించడానికి శ్రీకారం చుట్టిన సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఇంచార్జి మంత్రి కొండా సురేఖలకు ఆమె వార్డు ప్రజల పక్షణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటి సభ్యులు గుజ్జరి విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## హాస్టల్లో సౌకర్యాలు పెంచేందుకు సర్కారు కృషి

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 14, ప్రభాతవార్త :**
హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు పెంచేందుకు రాష్ట్ర సర్కారు కృషి చేస్తుందని విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో బీసీ సంక్షేమ హాస్టల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజన వసతులు తదితర వాటిని పరిశీలించి ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త డైట్ మెనూ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టలల్లో ఎలాంటి సమస్యలు లేవని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటుందన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలన్నారు. కార్యక్రమంలో నంగునూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్, నాయకలు అలకుంట మహేందర్, గాయజుద్దీన్, దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సంపత, సందీప్, అనిల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ తప్పనిసరిగా పాటించాలి

**-తహసీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి**



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి

**కొల్చారం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
వసతి గృహాల్లో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా నిర్ధేశించబడిన మెనూ తప్పనిసరిగా పాటించాలని కొల్చారం మండల తహసీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణిలు అన్నారు. శనివారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహం, మండల కేంద్రమైన కొల్చారంలోని బీసీ వసతి గృహంలో ప్రభుత్వం ద్వారా నూతనంగా ప్రారంభించిన మెనూ, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ కార్యదర్శి అంజయ్య, వార్డెన్ ఉమాదేవి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మెస్ చార్జీల పెంపు పట్ల హర్షం



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో దామోదర్

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**వసతి గృహాల్లో మెస్ ఛార్జీలు పెంచడం హర్షించదగ్గ విషయమని ఎంపీడీవో దామోదర్ అన్నారు. శనివారం నాడు ఎస్సీ వసతి గృహంలో మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ చార్జీల పెరుగుదలతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆయన వార్డెన్ తులసిరాంకు సూచించారు. విద్యార్థుల భోజనంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



విద్యార్థులతో మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారి కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి ఏటా ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలను ప్రభుత్వం బలోపేతం చేస్తూందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవూజ, పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**టేక్మాల్,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు భోజన ఫీజులు పెంచడం హర్షించదగ్గ విషయం అని జిల్లా పంచాయతీ అధికారి టేక్మాల్ మండల ప్రత్యేక అధికారి యాదయ్య అన్నారు. శుక్రవారం టేక్మాల్ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల లో నూతనంగా ప్రభుత్వం పెంచిన మెనూ చార్జీలను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం చాలీచాలని మిస్ చార్జీలు ఇవ్వడంతో బాలికలు పోషకాహారంతో ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఆరోగ్య తెలంగాణగా మార్చడం కోసం రేవంత్ సర్కార్ అహర్నిశలు కృషిచేసి విద్యార్థుల చార్జీలకు ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు సరిపోవడంలేదని కమిటీని ఏర్పాటు చేసి కమిటీ సిఫారసు మేరకు డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన కల్చరల్ ప్రోగ్రామ్ తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విటల్ హాస్టల్ వార్డెన్ లలిత తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్ఎస్వీ అధ్యక్షులు



ఎమ్మెల్సీ కవితను కలిసుకున్న బిఆర్ఎస్వి అధ్యక్షులు క్రాంతి

**రామచంద్రాపురం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బిఆర్ఎస్వీ సర్కిల్ అధ్యక్షులు వలేశెట్టి క్రాంతి శనివారం హైద్రాబాద్‌లో కలుసుకున్నారు. రాష్ట్రంలోని సమస్యలపై కవితి దృష్టికి క్రాంతి తీసుకుపోయారు. సమస్యల పరిష్కారానికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేలా చేస్తానని కవితి క్రాంతికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు సాయి, వర్షి, సునీల్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కార్యక్రమంకు విధ్యార్థులతో

### కుర్చీలు మోయించిన అధికారులు



**హత్నూర డిసెంబరు 14,ప్రభాతవార్త:** గురువారం హత్నూరలో నిర్వహించిన రాష్ట్ర పర్యావరణ దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యక్రమ ఏర్పాట్లలో గురుకుల కళాశాల అధికారుల వ్యవహారం తీవ్ర విమర్శలకు దారితీసింది.

కార్యక్రమ ఏర్పాట్లకు సంబందించి కూర్చిలను మోయడానికి, కళాశాల విధ్యార్థులను ఉపయోగించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కళాశాల నుండి కార్యక్రమ వేదిక వరకు కళాశాల విధ్యార్థులు కుర్చీలు మోశారు. ఈవిషయమై కళాశాల ప్రిన్సిపల్ మధుసుధన్‌ను వివరణ కోరగా విధ్యార్థులు కుర్చీలు మోయడం తప్పుకాదని,సామజికసేవ అని అన్నారు.

## నిధులను మంజూరు చేయాలని మంత్రికి వినతి

**నర్సాపూర్ డిసెంబర్ 14. ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలో గల అర్బన్ పార్క్‌ను సందర్శించడానికి వచ్చిన అటవీ,పర్యావరణం, దేవాదాయ శాఖ లమంత్రివర్యులు కొండా సురేఖ ను నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ కలిసి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ గారు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం మంత్రి కొండా సురేఖ కు నర్సాపూర్ పురపాలక సంఘానికి గత ప్రభుత్వంలో మంజూరై టియుఎఫ్ఐడిసి నిధులు 30.95 లక్షలు,ఎస్‌డిఎఫ్ నిధులు 25 కోట్లు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, డిఎఫ్‌వో జాజి, ఆర్‌డివో భూపాల్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసరావు, మున్సిఫల్ కమిషనర్ రామకృష్ణారావు,నాయకులు, కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



పురపాలక సంఘానికి మంజూరు చేయాలని మంత్రికి వినతి

## లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గం



అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి రుబినా ఫాతిమా

**నర్సాపూర్ డిసెంబర్** 14. ప్రభాతవార్త:జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల్లో రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గమని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కం సీనియర్ సివిల్ జడ్జ్‌మెదక్. కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి శ్రీమతి రుబినా ఫాతిమాఅన్నారు. శనివారం రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కం సీనియర్ సివిల్ జడ్జ్, మెదక్ లోక్ అదాలత్ ఇంచార్జ్ నర్సాపూర్, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్‌న్యాయమూర్తి శ్రీమతి రుబీనాఫాతిమా మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చెయ్యదగ్గ కేసులలో ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకొని కేసులను తొలగించుకోవచ్చన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో తగదాలు పడి కేసులు నమోదై కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీయే రాజమార్గమని తెలిపారు, ఇరువర్గాల వారు శాంతియుతంగా మాట్లాడుకుని కోపాలను పక్కనపెట్టి ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి శ్రీమతి రుబీనాఫాతిమా అన్నారు. అనంతరం పలు పోలీస్ కేసులు, బ్యాంకు కేసులు పరిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పబ్లిక్ పాసిక్యూటర్ నర్సాపూర్ రాఘవేంద్ర,అసిస్టెంట్ గవర్నమెంట్ లీడం పి. సుధాకర్,తూప్రాన్‌డి.ఎస్.పి వెంకట్ రెడ్డి,తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంగా కృష్ణ, శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ ఎస్. మధు శ్రీ,లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి , నర్సాపూర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాది ఇక్బార్ అలీ జాఫర్,10)సీనియర్ న్యాయవాది కె.ఏ. శ్రీనివాస్, న్యాయవాదులు ఏ. ఆనంద్ కుమార్, వి. ప్రభు, ఆరిఫ్. ఏ. సాయిరాం, జె. రవి నాయక్, సిద్దిపేట ఎస్,బి,ఐ, ఆర్,బి,ఓ ఎస్. నిష్కల్ , నర్సాపూర్ ఎస్.బి. ఐ, ఏ.సి.బి ఆర్. రాజేష్, నర్సాపూర్ ఎస్. బి.ఐ పి. సాయి భాస్కర్,కౌడిపల్లి ఎస్.బి.ఐ ఎం. మహేష్ కుమార్, నర్సాపూర్,కోర్టు సూపరిడెంట్, కోర్టు సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ కక్షిదారులు పాల్గొన్నారు.

## వధువుకు పుస్తెమెట్టెలు బహుకరణ



నిరుపేద వధువుకు పుస్తె మెట్టెలు అందచేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద సాధు రమేష్ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ పద్మ జగన్నాథం వధువుకు పెస్తె మెట్ట బహుకరించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. నరుపేదలకు, అవసరమైన వారికి సహకారం అందిస్తే కలిగే తృప్తిని వర్ణించలేమన్నారు. పేద వారికి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని మాజీ సర్పంచ్ దంపతులు సూచించారు. కార్యక్రమంలో ఏడుపాయల మాజీ డైరెక్టర్ మనోహర్, బిఆర్ఎస్ నాయకులు దుర్గదాస్, సోమశేఖర్, శేఖర్, రాజు,భూమేష్,యాదగిరి,ఎల్లప్ప, కృష్ణ,రాములులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వైద్య శిబిరంలో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్/చిన్నకోడూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి శివారులోని సురభి మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లో శనివారం పోలీసుశాఖకు చెందిన మహేందర్‌వర్మ పేషెంట్లకు వారి సహాయకులకు ఉచితంగా దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత పెరగడంతో హాస్పిట్‌లో చిక్సిత పొందే వారు వారి సహాయకులుగా ఉన్నవారు చలితో ఇబ్బందులు ఎదుర్కొంటారన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయడంతో ఆసుపత్రిలో ఉన్న పేషెంట్స్ వారి సహాయకులు మహేందర్ వర్మకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ పరశురాములు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదువుతూ ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి

**హత్నూర డిసెంబరు 14,ప్రభాతవార్త:** పట్టుదలతో చదువుతూ, ఉన్నత లక్ష్యాలతో ముందుకెళితే విజయం సొంతం అవుతుందని రాష్ట్ర పర్యావరణ దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు శనివారం హత్నూరలోని గురుకుల అంబేద్కర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రప్రభుత్వం నూతన ప్రవేశపెట్టిన డైట్ మెనూను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ లక్ష్యాల సాధనలో స్నేహపూర్వక పోటీ ఉండాలన్నారు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో స్నేహపూర్వకముగా ఉంటూ మార్గదర్శనమ్ చేయాలన్నారు నేటి తరానికి అనుగుణంగా విద్యాబోధన చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాల విద్యార్థులు డైట్ చార్జీ లు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అన్నేలా చూస్తున్నదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఎనిమిది సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు, 16 సంవత్సరాల తర్వాత కాస్మెటిక్ చార్జీలు పెరిగాయి అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా ఆకుకూరలు, గుడ్లు, చికెన్ ,మటన్, నెయ్యి పప్పు దినుసులు ఉండేలా ప్రభుత్వం కామన్ మెనూ రూపొందించింది అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు భోజనం అందించేలా చూడాల్సిన బాధ్యత గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సంక్షేమ అధికారులదే అని అన్నారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టకుంటే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. హత్నూర సోషల్ వెల్ఫేర్ కళాశాలలో విద్యార్థులకు నీట్, ఐఐటి కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐఐటి, ఎన్ఐటి ,నీట్ ర్యాంకుల సాధనలో హత్నూర కళాశాల కేంద్ర బిందువు గా నిలిచిందన్నారు. గత ఏడాది కళాశాల నుండి ఐఐటి, ఎన్ఐటి ,నీట్ లలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు తాను సైతం సంక్షేమ వసతి గృహంలో చదువుకొని ఐఐటీలో 936 ర్యాంక్ సాధించి ఢిల్లీ ఐఐటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి సివిల్స్ లో ఐఏఎస్ గా ఎంపికైనట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి.అనంతరం మంత్రి,జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ స్వప్న.,మెదక్‌జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహసినిరెడ్డి,పిసిసి ప్రధానాకార్యదర్శి అవులరాజిరెడ్డి,మెదక్‌జిల్లా డిసిసి అధ్యక్షులు అంజనేయులుగౌడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దానంపల్లి సుజాత,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కర్రెకృష్ణ, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ఓఎస్‌డి వెంకట వివేకానందా,కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్‌నాయకులు,విద్యార్థుల తల్లి,తండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి కొండా సురేఖ,కలెక్టర్

## సిపిఎం రాష్ట మహాసభలను విజయవంతం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు



.నిధులను మంజూరు చేయాలని మంత్రి కి వినతి

**నర్సాపూర్ డిసెంబర్ 14. ప్రభాతవార్త.**.సిపిఎం 4 వ రాష్ట మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం నర్సాపూర్‌లో సిపిఎం 4వా రాష్ట మహాసభల సంధర్భంగా సిపిఎం మహాసభలా కరపత్రం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం జాతీయ గుర్తింపు కలిగి, నిరంతరం పేదల, కార్మికుల, ఉద్యోగుల, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్నది సిపిఎం పార్టీయే నన్నారు. ప్రజాస్వామ్యం, లౌక విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ మరకు . మెదక్ జిల్లాకు మంజీరా జలాలు, సాగు, త్రాగునీరు ఇవ్వాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఎం పోరాడిందన్నారు. జిల్లాలో పోడు భూములు, ధరణి సమస్యలు, ఇతర భూ సమస్యలు కార్మికుల కనీస వేతనాల గురించి సిపిఎం పోరాడుతుందన్నారు. విద్య, వైద్యం, ఇళ్ల స్థలాలు, రోడ్లు, కాళేశ్వరం కాలువల నిర్మాణం హైవే లో భూములు కోల్పోయిన నిర్వహితుల రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిత్యం ముందుండి పోరాడుతుందన్నారు. మొదటిసారిగా ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి పట్టణంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25 నుండి 28 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వెయ్యి మంది ప్రతినిధుల దాకా హాజరవుతారన్నారు. కావున ప్రజల కోసం పోరాడే సిపిఎం పార్టీకి 4 వ మహాసభలు విజయవంతం చేయాలనీ సిపిఎం జిల్లా. కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు కోరారు.

## ఎల్‌వోసీని అందజేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**మాసాయిపేట మండలం నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన మంతూరి యాదగిరి రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద అయిన యాదగిరి చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 90 వేల రూపాయలు మంజూరు చేయించి శనివారం నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో యాదగిరి కుటుంబ సభ్యులకు మంజూరు పత్రం అందజేశారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన పార్టీ నాయకులు



మంత్రి కొండా సురేఖను కలిసి ధన్యవాదాలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,

**వెల్దుర్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**మాసాయిపేట మండలాన్ని సంపూర్ణ మండలంగా ప్రకటించి గెజిట్ జారీ చేసినందుకు గాను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖను మాసాయిపేట మండల ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాసాయిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదిరె శ్రీకాంత్, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాసాయిపేట అధ్యక్షులు గుండారం శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ జగదీష్ గౌడ్, పసుల వెంకటి, పంజా వెంకట్, కామిండ్ల శ్రీను, పసుల లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి ధన్యవాదాలు తెలిపారు

## ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ఎంతో మేలు



**చిన్నశంకరంపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త:** ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఆయిల్ ఫామ్ సాంకేతిక సలహాదారుడు డా,,రంగనాయకులు మేనేజర్ డా,, కృష్ణ తెలిపారు. శనివారం మండల పరిధి మడూరు శివారులో కుమార్ గౌడ్కు చెందిన పది ఎకరాల పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. మొక్కలను ఎలా నాటాలి, యాజమాన్య పద్ధతులు, నీరు, ఎరువులు వాడకం పై అవగాహన కల్పించారు. గడిచిన మూడు నెలలు టన్నుకు ఆరువేలకు పైగా ధర పెరిగిందని, నవంబర్ నెలలో తన్నుకు రూ.1269/ రూపాయలు పెరిగి రూ.20413/ రూపాయలకు చేరిందని అన్నారు. పామాయిల్ సాగు తక్కువ పెట్టుబడి అవసరమవుతుందని, ఇతర పంటలో పోలిస్తే నికర లాభాలు ఎక్కువని అన్నారు. ప్రభుత్వం కూడా ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహిస్తుందని ఆయిల్ ఫామ్ చెట్లను పెంచి అధిక లాభాలు ఆర్జించవచ్చని వారు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న మండల వ్యవసాయ అధికారులు లేదా ఫీల్డ్ ఆఫీసర్ సుజాతను సంప్రదించాలని వారు తెలిపారు.

## వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి వెంకటయ్య

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచిందని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య తెలిపారు. శనివారం చిన్న శంకరంపేట లోని ఎస్టీ వసతి గృహంలో మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. హాస్టల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి వాటిని జరగకుండా చూసే బాధ్యత వార్డెన్లేదే అని ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ నూతనంగా ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం భోజనాన్ని అందించనున్నట్లు ఆయన తెలిపారు. మెస్ పెంపు హర్షించదగ్గ విషయం అన్నారు. భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులలో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ దర్శన్,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



హత్నూరలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

**హత్నూర డిసెంబరు 14,ప్రభాతవార్త:**ఇందిరమ్మ ఇండ్లసర్వే పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.శనివారం హత్నూరలో జరుగుతున్న ఇందిర్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ పరిశీలించారు.అన్‌లైన్ నమోదు తీరును తెలుసుకొని,అధికారులకు పలుసూచనలు చేశారు. కార్యాక్రమంలో డిప్యూటి సిఇఓ స్వప్న పంచాయతీ కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గోన్నారు.

## దత్తజయంతి వేడుకల్లో చంద్రశేఖర్‌రెడ్డి



దత్తజయంతి వేడుకల్లో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంగ గ్రామంలోని దత్త ఆశ్రమంలో శనివారం నిర్వహించిన దత్త జయంతి సందర్భాన్ని పురస్కరించుకునిడిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు సంగారెడ్డి, మల్లన్న, మథిన్, నర్సింలు, వెంకన్న, కిషన్ రాథోడ్ పాల్గొన్నారు.

## సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు**

**చౌటకూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:** జనవరి మాసంలో 25వ తారీఖు నుంచి 28వ తేదీ వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు కోరారు. మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి ప్రజలు, రైతాంగం,కార్మికుల స్థితిగతులపై చర్చి జరిపి రాబోయే కాలంలో ప్రజా పోరాటాలకు రూపకల్పన చేసి వాటికి అనుగుణంగా పార్టీ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సిసిఎం అందోల్ ఏరియా కార్యదర్శి డి విద్యాసాగర్, నాయకులు భూషణం, సత్యం, వెంకటేష్, భిక్షపతి వీరయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**నిజాంపేట,డిసెంబరు 14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగనికుంట తండా పంచాయితీ పరిధిలోని సేకలికుంట తండాకు చెందిన బాబుసింగ్ అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి కార్పోరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందు కునేందుకు 2 లక్షల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును మంజూరు చేయించి బాధితకుటుంబ సభ్యులకు శనివారం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ పట్లోళ్ల నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, విఠల్ పాల్గొన్నారు.

## అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల సమావేశం

**నారాయణఖేడ్, డిసెంబరు14 ప్రభాతవార్త:** ఈనెల 17వ తేదిన నారాయణఖేడ్ డివిజనల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సమావేశం ఏర్పాటు చేయడంజరుగుతుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం నారాయణఖేడ్ తాలుకా అధ్యక్షులు బి.నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన విశ్రాంత భవనంలోఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 17వ తేది మంగళవారం ఉదయం 11 గంటలకు నారాయణ ఖేడ్, మనూరు, నాగల్‌గిద్దా, కంగ్టి,తడ్కల్, సిర్గాపూర్ ,కల్హేర్, నిజాంపేట విశ్రాంత ఉద్యోగులు సరైన సమయానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులు బాగాచదువుకోవాలి



స్టోర్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎం.ఇ.ఒ రహిమోద్దిన్

**కంగ్టి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టి బాలుర వసతి ఎస్సీ బాలు వసతి గృహం తడ్కల్, కంగ్టి బీసీ బాలుర వసతి గృహాలను మండల ఎంఈఓ రహిమోద్దిన్, డిప్యూటీ తహశీల్దార్ జుబేర్ అహ్మద్,ఎంపీఓ సుభాష్‌లు తనిఖీలు నిర్వహించారు. శనివారం ప్రభుత్వం నూతనంగా మెను డైట్ చార్జీలు పెంచడంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. స్టోర్ గది, డైనింగ్, హాల్, కిచన్‌గది, మరుగు దొడ్లను పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారు కోరారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి**



మాట్లాడుతున్న లైబ్రరీ చైర్మెన్ కేడం లింగమూర్తి

**హుస్నాబాద్‌రూరల్,డిసెంబరు14,ప్రభాతవార్త :** సంక్షేమ హాస్టల్‌లు, పాఠశాలల విద్యార్థులకు బలమైన ఆహారం అందిచాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కాస్మోటిక్,డైట్ పెంచిన సందర్భంగా నూతన మెనూను స్థానిక ఆర్డీవో రాంమూర్తి ప్రారంభించారు.ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ అనంతరం నూతన మెనూ ప్రకారం ప్రారంభమైన భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బందారు మనీల,పాఠశాల ప్రిన్సిపాల్ వీణా,మార్కెట్ కమిటి డైరెక్టర్ బాలయ్యతో పాటు అధ్యాపక బృదం పాల్గొన్నారు.

## బిజెపి బూత్‌కమిటీ నియామకాలు ప్రారంభం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** బిజెపి చేపట్టిన బూత్‌కమిటీల నియామకాలను విజయవంతం చేయాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి ఇంచార్జ్ వెంకటరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్ సీనగర్‌లో శనివారం ఆయన బూత్‌కమిటీల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. బూత్‌కమిటీ కోసం నామినేషన్ వేసిన ఆకుల పద్మకు పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో దాదాపు 8,000లకు పైగా సాధారణ సభ్యత్వాలు పూర్తి చేశామని తెలిపారు. బూత్‌స్థాయిలో బిజెపి బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు. బూత్ కమిటీ ఎంపిక కోసం నామినేషన్ పత్రాలను స్వీకరిస్తున్నామని తెలిపారు.ఎతదితరులు పాల్గొన్నారు.

# అబద్దపు మాటలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి

**-సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు క్రమబద్దీకరణ**

**-బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్,డిసెంబరు14 (ప్రభాతవార్త):** అబద్దపు, అసత్యపు హామీలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారం చేజిక్కించుకున్నారని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. శనివారం సిద్దిపేట కలెక్టరేట్ వద్దధర్నా చేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టీ తాగే సమయంలో కాఫీ తాగే సమయంలో మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి 365 రోజులు గడుస్తున్నా లక్ష కాఫీలు తాగినా కానీ ఉద్యోగులకు ఇచ్చిన మాటను మాత్రం నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. గత వారం రోజుల క్రితం ఆశ వర్కర్లు రోడ్డుఎక్కారని, అంతకు ముందు రైతులు రోడ్డు ఎక్కారని, నేడు సర్వశిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని ఎద్దేవ చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడగానే చిన్న చిన్న ఉద్యోగులకు సైతం జీతాలు పెంచినట్లు గుర్తుచేశారు. 33 జిల్లాల కలెక్టరేట్‌ల ముందు సుమారు 19500 మంది సమ్మె చేస్తున్నా రేవంత్‌రెడ్డి చూసిచూడనట్లు ఉండడం మంచిపద్దతి కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్దీకరణచేసిమాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ధర్నాలు,రాస్తారోకోలు, సమ్మెలతోదద్దరిల్లుతుందని హెచ్చ రించారు కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనెకుమార్ యాదవ్ ,సర్వశిక్షఅభియాన్‌సంఘంఅధ్యక్షుడుబాలకృష్ణ,నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



సిఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, డిసెంబరు 14, ప్రభాతవార్త :**మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన కర్రోళ్ల యాదగిరి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.13500 సిఎం సహాయ నిధి చెక్కును బాధిత కటుంబ సభ్యులకు శనివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. బాధిత కుటుంబానికి సిఎం సహాయ నిధి చెక్కు రావడానికి సహకారం అందించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మెనూ ఆవిష్కరించిన రీజినల్ కో-ఆర్డినేటర్

**సిర్గాపూర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని టిజి టిడబ్లుఆర్‌యుఆర్‌జెసిలో కామన్ డైట్ మెనునూ శనివారం హైద్రాబాద్, రంగారెడ్డి రీజియన్ రీజినల్ కో-ఆర్డినేటర్‌కె సుధాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, ఎంపిఓ బ్రహ్మాచారి, పంచాయితీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సి శ్రావణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## నాణ్యమైన భోజనం అందించాలి

**పాపన్నపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల, కళాశాల, వసతి గృహాల్లో విద్యార్థులు పౌష్టిక ఆహారం అందించాలని డిఎల్‌పిఓ, మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో కామన్ డైట్ లాంచింగ్ కార్యక్రమానికి సురేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై కేజీబివీ, సాంఘీక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. వార్డెన్‌లు విద్యార్థులకు అందచేస్తున్న భోజనం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు భోజనం రుచిచూశాకే విద్యార్థులకు వడ్డించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నయీం, సిబ్బంది, ఉపాధ్యాయులు, వార్డెన్‌లు పాల్గొన్నారు.

## నాగల్‌గిద్దలో కొత్త మెనూ ప్రారంభం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో శనివారం కొత్త డైట్ మెనునూ మండల ప్రత్యేక అధికారి బలరాం, ఎంపిడిఓ మహేశ్వర్‌రావులు ప్రారంభించారు. కొత్త డైట్ మెనూ ద్వార విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇంద్రజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకు పుస్తెమెట్టెలు బహుకరణ



నిరుపేద వధువుకు పుస్తె మెట్టెలు అందచేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద సాధు రమేష్ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ పద్మ జగన్నాథం వధువుకు పెస్తె మెట్ట బహుకరించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. నరుపేదలకు, అవసరమైన వారికి సహకారం అందిస్తే కలిగే తృప్తిని వర్ణించలేమన్నారు. పేద వారికి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని మాజీ సర్పంచ్ దంపతులు సూచించారు. కార్యక్రమంలో ఏడుపాయల మాజీ డైరెక్టర్ మనోహర్, బిఆర్ఎస్ నాయకులు దుర్గదాస్, సోమశేఖర్, శేఖర్, రాజు, భూమేష్, యాదగిరి, ఎల్లప్ప, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న సంస్కృతికి నిలయం

**-దత్తగిరి ఆశ్రమంలో కొనసాగుతున్న దత్తజయంతి ఉత్సవాలు**



**ఝరాసంగం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, విభిన్న సంస్కృతికి నిలయమని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామని అవదూత గిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వరానందగిరిలు అన్నారు. మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తడిరి ఆశ్రమంలో కొనసాగుతున్న దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆశ్రమంలో 21 గుండములలో శ్రీ దత్త యజ్ఞం, చండి హోమా యజ్ఞం నిర్వహించారు. ఆశ్రమంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, శ్రీ యంత్రపూజ, శ్రీ చండి పారాయణం, మహా మంగళహారతి, యోగినీ బలి కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

**-నేడు దత్త జయంతి ఉత్సవాలు...**

మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకునిఆదివారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను ఆశ్రమం ఆవరణలో ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆశ్రమంలో నిత్యపూజలతో పాటు యజ్ఞ పూర్ణాహుతి, దత్తత్రేయస్వామి డోలారోహణం,సాయంత్రం దీపోత్సవం, విశ్వ మానవ ధర్మ ప్రచార ఆధ్యాత్మిక ధర్మ సభ, భజన, సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయని ట్రాస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పేర్కొన్నారు.

## వసతి గృహాలలో నూతన మెనూ





సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**నంగునూర్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో నూతన మెనూ విధానాన్ని ప్రవేశపెట్టడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని డిపిఓ, మండల ప్రత్యేక అధికారి దేవకీదేవి అన్నారు. హాస్టల్ పిల్లల ఎదుగుదలకు ఈ నూతన మెనూ విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. మండల పరిధిలోని పాలమాకుల ఎస్సీ బాలుర హాస్టల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తహశీల్దార్ సరిత, ఎంపిడివో లక్ష్మప్పలతో కలిసి నూతన మెనూ విధానాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అంతకు ముందు హాస్టల్‌లో గదులను, స్టోర్ రూం, వంట గది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ గణేష్, ఆర్ఐ జయసూర్య, కార్యదర్శి అనిత, నాయకులు కుమార్, రంగు అశోక్, పరమేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో ఘనంగా పల్లకి సేవ

**పాపన్నపేట,డిసెంబరు14,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని అమ్మవారిని స్మరిస్తూ భక్తి శ్రద్దలతో భాజా భజంత్రీల మధ్య ఆలయ మంటపం నుంచి రాజగోపురం శివాలయం ముందు నుంచి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి,శ్రీనివాస్‌శర్మ,యాదగిరి,రవి,మహేష్,నరేష్, పాల్గొన్నారు.

**రామంచలో ఉచిత కంటి వైద్య శిబిరం**

చిన్నకోడూరు మండల పరిధిలోని రామంచలో శనివారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి సరబీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,సురబీ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభీ హాస్పిటల్ పిఆర్ఓ పరశరాములు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి అపరేషన్ అవసరం ఉన్న వారిని ఆసుపత్రికి రెఫర్ చేశారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-హాస్టళ్ల విద్యార్థులకు రుచికరమైన భోజనం**

**-గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి**



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్/గజ్వేల్ టౌన్, డిసెంబరు 14 (ప్రభాతవార్త):ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో ప్రభుత్వ గురుకులాల్లో, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులందరికీ రుచికరమైన భోజనం అందిస్తున్నట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్‌హబ్‌లో బిసి హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. పేద విద్యార్థులు చదివే గురుకులాలు, హాస్టళ్లలో సరైన వసతులు, భోజనం అందించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టళ్లలో ప్రక్షాళన చేపట్టిందని, గురుకులాల్లో, హాస్టళ్లలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాలు, హాస్టళ్లలో ఒకేవిధమైన ఫుడ్ మెనూ ద్వారా రుచికరమైన, శక్తివంతమైన ఆహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నెలలో నాలుగు వారాల పాటు ఫుడ్ మెనూ అమలుచేస్తున్నట్లు తెలిపారు. విద్యా శాఖను భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, ఎంపిడిఓ ప్రవీణ్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్‌రెడ్డి, యాదయ్య, మైనార్టీ నాయకుడు అజ్గర్, సీనియర్ నాయకులు సుకేందర్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, ఆంజనేయులు, శ్రావణ్‌కుమార్, సాంఘిక సంక్షేమ అధికారి కవిత, ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిపాజిట్ సొమ్మును చెల్లించి న్యాయం చేయండి

**హుస్నాబాద్ నుండి ముల్కనూర్ వరకు సహారా బాదితుల పాదయాత్ర**





.పాదయాత్ర చేస్తున్న సహారా బాధితుల దృశ్యం

**హుస్నాబాద్‌టౌన్,డిసెంబరు14,ప్రభాతవార్త:** సహాయ ఇండియా ఖాతాదారులకు డిపాజిట్ చేసిన సొమ్మును వెంటనే తిరిగి చెల్లించి తమకు న్యాయం చేయాలని కోరుతూ బాదితులు ఆందోళనకు దిగారు.శుక్రవారం రోజున కోహెడలో ప్రారంభమైన వారి పాదయాత్ర శనివారం హుస్నాబాద్‌కు చేరుకుంది.ఈ సందర్భంగా తమకు న్యాయం చేయాలని వేడకుంటూ బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని మెయిన్‌రోడ్డుపై ఉన్న షాపులలో కర పత్రాలను పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ సహారా సంస్థపైన ఉన్న నిషేదాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు.బాదితులకు సిఆర్‌సిఎస్ ద్వార చెల్లించే చెల్లింపులు బ్యాంకుల ద్వార చెల్లించాలని వేడుకున్నారు.సుప్రీం కోర్టు వడ్డీతో సహా బాదితులకు వారి సొమ్మును డిపాజిట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినా పట్టించుకున్న నాదుడే కరువయ్యారన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సహారా బాదితులకు డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూజిత, మిశ్రా, అరుణ,బ ాల్‌రాజు, బాలయ్య, సత్యనారాయణ,అమీణ,మంజూల,పద్మావతి,లావణ్య,విజయ,వనజ,రామలింగం,నరేష్‌తో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చిన బాధితులు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర కోహెడ నుండి హుస్నాబాద్ మీదుగా హన్మకొండ జిల్లా ముల్కనూర్ వరకు సాగుతుందన్నారు.

## స్వామి వారి కళ్యాణం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు

**ఏర్పాట్లను పరిశీలించిన హుస్నాబాద్ ఎసిపి సతీష్**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ సతీష్

**కొమురవెల్లి,డిసెంబరు14,ప్రభాతవార్త :**మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం ఈనెల 29న నిర్వహిస్తుండడంతో హుస్నాబాద్ ఏసీపీ సతీష్ కొమురవెల్లిలో జరిగే స్వామి వారి కళ్యాణ ప్రదేశం, భక్తుల క్యూలైన్స్ ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 29న జరిగే కళ్యాణం సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ ఆవరణతో పాటు ప్రత చోట సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట చేర్యాల సిఐ శీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఏఈవో బుద్ది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, ధర్మకర్త లింగంపల్లి శ్రీనివాస్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## కామన్ డైట్‌ను ప్రారంభించిన సెట్విన్ చైర్మన్

**జహీరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** వసతి గృహాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం శుభపరిణామమని సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం రంజోల్ గురుకుల పాఠశాలలో కమాన్ డైట్ కార్యక్రమాన్ని చైర్మన్ గిరిధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సృజన, మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పినరసింహారెడ్డి,నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామన్‌డైట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



న్యూ కామన్‌డైట్ ప్రారంభం కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహం, సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లో శనివారం న్యూ కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తిలు పాల్గొని డైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసతి గృహం పరిసరాలను పరిశీలించి విద్యారఉ్థలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, మున్సిపల్ కమకీషనర్, చైర్మన్, వైస్ చైర్మన్ జగ్జీవన్, ఆనంద్‌స్వరూప్ శెట్కార్, దారం శంకర్ ముదిరాజ్, నాయకులు కిషన్ నాయక్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనిఫాం డైట్‌ను ప్రారంభించిన ఎంఈఓ

**సిర్గాపూర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** గురుకులాలు, వసతి గృహాలకు ప్రభుత్వం కాస్మెటిక్, డైట్ చార్జీలు 40 శాతం పెంచిన సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్ డైట్‌మెనూను ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ఎంఈఓ సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ముడావత్ లక్ష్మన్, ఉపాధ్యాయులు గట్టురాంచందర్, హెచ్‌డబ్లుఓ కిషన్, కుక్ రవి, కామాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు



**కొల్చారం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్క్ సందర్శన నిమిత్తం జిల్లాకు వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి, దేవదాయ ధర్మాదా, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను శనివారం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు మండలానికి 108 అంబులెన్స్ నుమంజూరు చేయాలనికోరడం జరిగింది.మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. ో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చిన్న ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గజబోయిన అశోక్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

